# ఆంటీ!



భైవపాలెప్ప
రవిబాబు

ఒక ఆడదాన్ని చంపడానికి ఇంతసేపు ఆలోచించవలసిన అవసరం లేదు. విషమిచ్చో, కత్తితో పొడిచో, గొంతు పిసికో చంపేయొచ్చు. కాని... ఆమెని చంపడానికి నాకెంత వరకు హక్కు వుంది! అందుకే ఆలోచిస్తున్నాను.

• • •

సరోజ మా ప్రక్క పోర్షన్‌లో ఆరునెల్లుగా అద్దెకుంటోంది. సంవత్సరం క్రితం భర్త చనిపోవడంతో ఆ ఉద్యోగం సరోజకు ఇచ్చారట. నా అన్న వాళ్ళెవ్వరూ లేక పోవడంతో ఒంటరిగా ఉంటోంది.

ఆమెని మొట్టమొదటి సారి చూసినప్పుడు ఒక విధమైన గౌరవభావం కలిగింది నాలో. వయస్సు ఇరవై అయిదూ, ఇరవై ఆరుండొచ్చు. కాని పద్దెనిమిదో, పంధొమ్మిదో ఉన్నట్టు కనిపిస్తుంది. గొప్ప అందగత్తె కాకపోయినా చెప్పుకో తగ్గ అందమే. ఆమె అందం కంటే ఆమె వంటరితనమే ఎక్కువ మందిని ఆకర్షిస్తుందేమో! మొదటి నెల అద్దె ఇవ్వడానికి వచ్చినప్పుడు ఆమె మొఖంలోకి చూడడానికి సిగ్గేసింది నాకు. "మా అమ్మగారు లేరు. బయటికెళ్ళారు" అన్నా నెలాగో గొంతు పెగల్చుకుని. ఆమె నవ్వుకుంటూ వెళ్ళిపోయింది. ఎందుకలా నవ్విందో నాకప్పుడు అర్థం కాలేదు.

మరోసారి స్నానం చేయడం కోసం నీళ్ళ బకెట్ బాత్రూమ్‌లో పెడుతుంటే నాళ్ళ బాత్రూమ్‌లోంచి, తడిసిన వంటిమీద టవల్ చుట్టుకుని బయటికొస్తూ కన్పించిందామె. పచ్చని, పసిమి ఛాయ శరీరం మీద ముత్యాల్లా మెరుస్తూ నీటి బిందువులు తడబడి బకెట్ టక్కున నేలమీద శబ్దం వచ్చేలా పెట్టేసరికి ఫక్కున నవ్విందామె. ఆమె ఎందుకు నవ్విందో ఈసారి కొద్దిగా అర్థమైంది నాకు.

కాలేజీకి బయల్దేరుతూ శ్రీధర్‌గాడి ఇంటికెళ్ళి, సైకిల్‌మీద వాడ్ని కూడా ఎక్కించుకుని కాలేజీ వైపు తొక్కసాగాను. వాడేదేదో మాట్లాడుతూ సడన్‌గా అన్నాడు. "ఏరా... మీ ఆంటీ ఏమంటోంది...!?"

అర్థం కాక 'ఏ ఆంటీ!?" అన్నాను.

"కటింగు లివ్వకు. ఇంకెవ్వరు మీ పక్కింటి - సరోజాంటీ..."

"ఏమనడం ఏమిటీ...!"

"ఇంత వరకూ అస్సలు మాట్లాడలేదా...!?"

"లేదు..."

"కోతలు కొయ్యకు ఐ మీన్ కటింగు లివ్వకు..."


"నిజం. నమ్మితే నమ్ము లేకపోతే లేదు. అయినా అంత అవసరం ఏముంటుంది...!?"

"నీ బాడ్ లక్. ఆరునెల్లుగా కనీసం ఒక్కసారైనా వంటరిగా ఉంటున్న ఆంటీతో మాట మాత్రం మాట్లాడలేదంటే... వెరీ బాడ్. అదే నేనయితేనా. ఈ పాటికి సగం పాలు నేర్చేసుకునుండే వాడిని ఆ..."

వాడి మాటలు అర్థం అవుతున్నా. అర్థం కానట్టు మొఖం పెట్టి "నోరు ముయ్యి. ఆవిడలాంటిది కాదు" అన్నాను సీరియస్‌గా.

"ఓయ్... ఓయ్... తెలుసులేవోయ్. మొన్న శని వారం రాత్రి తొమ్మిదింటికి ఆవిడగార్ని ఇంటిదగ్గిర డ్రాప్ చేసిన వాడెవడో కనుక్కో చాలు. ఆవిడ మంచితనం ఏమిటో అర్థమవుతుంది...!"

నమ్మలేదు నేను... "నీకెలా తెలుసు...!?"




నిసుగ్గా అడిగాడు డాక్టర్, పేషంటుని.

"అదేంటయ్యా బాబు ఎన్ని మత్తు ఇంజక్షన్లు ఇచ్చినా కూడా నువ్వు స్పృహ తప్పడం లేదు, ఇలాగైతే ఆపరేషన్ ఎప్పుడు చేసేది నీకు?"

"మా ఆవిడ చేసిన వంటని తింటేగాని నేను స్పృహ తప్పను డాక్టర్" అన్నాడు పేషెంట్.

ఎ. రమణకుమర్, వైజాగ్

అన్నాను.

"బ్రహ్మ రహస్యం కాదు. కాదు బ్రహ్మచారి రహస్యం. ఎస్ బ్రహ్మచారులకి ఇలాంటి విషయాలు తెలుసుకోవడం వెన్నతో పెట్టిన విద్య నాయనా. నువ్వంటే వట్టి బ్లాంక్ గాడివి. నీకెలా తెలుస్తాయి."

కాలేజీలోకి ఎంటర్ అవడంతో మా మాటలు అక్కడితో ఆగిపోయినా, క్లాసులో ఉన్నంత సేపు శ్రీధర్‌గాడి మాటలే నా చెవుల్లో ప్రతిధ్వనించసాగాయి. సాయంత్రం శ్రీధర్‌గాడు పిలుస్తున్నా వినకుండా ఒక్కడ్నే ఇంటికొచ్చేసాను.

రాత్రి పదకొండు గంటల వరకు చదువుకుని లైటార్పి పడుకున్నాను. మళ్ళీ అదే ఆలోచన. 'నిజంగా ఆంటీ అలాంటిదా!?' ఏమో! అయినా అయ్యుండొచ్చు. సంవత్సరం నుంచి వంటరిగా ఉంటోంది. పైగా పిల్లలు కూడా లేరు. మనిషి కూడా, ఎప్పుడూ చలాకీగా, సరదాగా ఉంటుంది. భర్త పోయిన బాధేలేదు. మైగాడ్, కొంపతీసి శ్రీధర్ గాడు చెప్పింది నిజమేనేమో!?"

● ● ●

మా కజిన్‌కి నిశ్చయ తాంబూలాలు తీస్కుంటున్నారని పెద్దమ్మ వాళ్ళ దగ్గరనుంచి ఉత్తరం రావడంతో అమ్మ వూరికి బయల్దేరింది. మా నాన్నగారు పోయాక మా పెద్దనాన్న మాకు అన్నీ అయ్యి మమ్మల్ని ఆదుకోవడంతో అమ్మకి వెళ్ళక తప్పింది కాదు. నాకు పరీక్షలు దగ్గర పడడంతో నేను బయల్దేరలేదు. అమ్మ వెళుతూ వెళుతూ కాస్త ఇల్లు చూసుకుంటూ ఉండమని సరోజా ఆంటీకి చెప్పి, నాకు సవాలక్ష జాగ్రత్తలు చెప్పి వెళ్ళింది. అమ్మని బస్సెక్కించి, ఇంటి కొచ్చేసరికి రాత్రి ఎనిమిదయ్యింది. ఇంటి గుమ్మంలోనే ఎదురైంది ఆమె. "ఏమన్నా వండాలా!" అంది.

"అ..." అన్నాను నేలకేసి చూస్తూ.

"ఈ పూటకి వండి పెట్టి వెళ్ళారు మరి రేపు...!???

" నేను వండుకుంటాను."

"సర్లే వంట లేదూ, గింటా లేదూ. రేపట్నుంచి మా ఇంట్లోనే తిను" అంది చనువుగా.

శ్రీధర్ గాడయితే ఎగిరి గంతువేసేవాడేమో. నేను మాత్రం "వద్దులెండి మీకెందుకు శ్రమ" అన్నాను.


"శ్రమేముంది. ఒక్కరికొండే దాంట్లో ఇద్దరికే వండేస్తాను..."


ఇక తప్పదు 'సరే...' అన్నాను కొద్దిగా తల పైకెత్తి. ఆమె నవ్వుతూ లోపలికి వెళ్ళబోయి 'నీ పేరు గౌతమ్ కదూ...!" అంది.

అవునన్నట్టు తలూపాను.

'ఏ కాలేజీలో చదువుతున్నావు...!" చెప్పాను.

'సరే. భోంచేసి రా కాస్సేపు టీవీ చూద్దువు గాని..."






తల ఎలా వూపాలో నాకే తెలియదు. ఇంట్లో దూరి తలుపేసుకున్నాను.

స్నానం చేసి, భోంచేసాకా పుస్తకం ముందేసుకున్నా అక్షరం ముక్క కూడా బుర్రలోకి ఎక్కడం లేదు. పుస్తకం మూసి బయటికొచ్చి కాస్సేపు అటూ, ఇటూ తిరిగాను మనసు ఉడిపలాడుతోంది వెళ్దామా! వద్దా! అని.

ఇంతలో ఆమే బయటికొచ్చింది. "అరే... అక్కడే నిలబడి పోయావే! రా లోపలికి..." అంది నన్ను చూస్తూ.

జీవంలేని నవ్వొకటి నవ్వి ఆమె వెనుకే నడిచాను. ఎంత చూడకూడదనుకున్నా నా దృష్టిలో పడుతూనే వుంది నైటీ వెనుక ఆమె శరీరం.

"ఇలా కుర్చో..." సోఫా చూపించింది కూర్చున్నాను. ఆమె కూడా నా ప్రక్కనే సోఫాలో అటువైపు కూర్చుంది. టీవీలో ఏదో డాక్యుమెంటరీ వస్తోంది. కొద్ది క్షణాలు మాట్లాడ్డానికి ఏమీ లేనట్టు నిశ్శబ్ధంగా టీవీ చూస్తూ ఉండిపోయాం. తర్వాత ఆమే అంది.

"అవునూ నన్ను చూసినప్పుడల్లా ఎందుకలా సిగ్గు పడతావ్...!?" సూటిగా దూసుకొచ్చిన ఆ ప్రశ్నకి బిత్తరపోయాను నేను. "ఏమో" అన్నాను తడబడుతూ.

నవ్వుతూ మళ్ళీ అందామె "నువ్వెవర్నయినా ప్రేమించావా!?". సిగ్గుపడి 'లేదన్నట్టు' అడ్డంగా తలూపాను.

"బుద్ధూ! ఇరవై ఏళ్ళొచ్చి ఇంతవరకు ప్రేమలో పడలేదా! భలే వాడివే...!"

"చాలా సిగ్గనిపించింది నాకు. ఆమె అన్న మాటకు కాదు. ఆ మాట అన్న తీరుకు.

మీ అమ్మగారు నాలుగురోజుల వరకు రారు కదా! ఈ నాల్రోజులు మా ఇంట్లోనే పడుకో కూడదూ...!?"

ఏకార్థమో, ద్వంద్వార్థమో నేను పట్టించుకోలేదు. సూటిగా అడిగాను. "మొన్న శనివారం మిమ్మల్ని డ్రాప్ చేసినతను ఎవరూ...!?"

నేనూహించినట్టు తప్పించుకోడానికి చూడలేదామె.

ఏ మాత్రం సంకోచం లేకుండా 'మా కొలీగ్' అంది.

"కొలిగ్గా! ఏ విషయంలో...!?", అడిగింది నేనేనా! అన్పించింది నాకు ఎందుకంటే ఆమె మీద నాకు ఉన్న గౌరవం నాలో ఆవేశం పుట్టించి అలా మాట్లాడిస్తుందని నేనూహించలేదు.

"అన్ని విషయాల్లోనూ...!?"

"అన్ని విషయాల్లోనా!". హతాసుడినయ్యాను.

ఈసారి ఆమే కొంచెం నా దగ్గరకు జరుగుతూ "చూడు నువ్వు ఈ విషయంలో ఇంకా చిన్నపిల్లాడివి. కనుక చెప్తున్నాను విను. విని వెంటనే మర్చిపో. అతను నాకు మా ఆయన పోకముందే తెలుసు. ఆయన ఫ్రెండ్‌గా ఆయన పోయాక ఆ ఉద్యోగం నాకు రావడానికి చాలా సహాయం చేసాడాయన. తద్వారా నాకో ఆధారం కల్పించి, సంఘంలో గౌరవం కల్పించాడు. మరి అంత చేసిన వాడికి నేనమయినా కృతజ్ఞతగా ఇవ్వొద్దు...!?"

"అందుకని...!?"

"అందుకనీ... అతన్నిలా దగ్గరకు రానిచ్చాను..." అంటూ నా తలని రెండు చేతులను మధ్యకు తీస్కొని గుండెలకు హత్తుకుందామె.

నేను విదిలించుకుని దూరంగా జరిగాను.

"ఏం ఇష్టం లేదా...!?", అదోలా నవ్వుతూ అడిగింది.

"ఊహూ..."

"ఎందుకని...!?"

"నేను మీకు చేసిన సహాయం ఏమీ లేదు కాబట్టి...", దెబ్బతిన్నట్టు చూసిందామె కాని అంతలోనే "పోనీ ఇప్పుడు ఈ విధంగా సహాయం చెయ్యి..." అంది చేతులు ముందుకు చాచి నన్ను ఆహ్వానిస్తూ.

"నా కిష్టం లేదన్నాగా..."

గట్టిగా నిట్టూర్చి, ఊపిరి వదిలింది సరోజ. తిరిగి టీవీ వైపు చూడసాగింది. నేను పైకి లేచి "వెళ్తున్నాను..." అన్నాను.

"ఊ. కాని ఒక్కమాట. ఆడది ఆహ్వానించినా దరిచేరని మొగాడ్ని ఏమంటారో తెలుసా...!?"

నేనడగలేదు ఆమె చెప్పింది.

"ఆడింగివాడు అంటారు", కసిగా అనలేక కేవలం నా ఇగోని రెచ్చగొట్టడానికి అన్నట్టు మామూలుగా అంది.

నేను నిశ్శబ్దంగా నవ్వాను. "మీ నుంచి నేనామాట అన్పించుకున్నందుకు నేనేం బాధపడటం లేదు. కాని మీకో విషయం తెలుసా... 'కనిపించిన ప్రతి మగవాడ్ని ఆహ్వానించే ఆడదాన్ని 'బరితెగించినది' అంటారు. ఇంకా క్లియర్‌గా చెప్పాలంటే 'బిచ్' అంటారు." వినవిసా బయటికొచ్చిన నాకు ఆమె నవ్వు పెద్దగా విన్పించింది. ఎందుకో నవ్వుతుందో అర్థం కాలేదు. ఇక అర్థం కాదు కూడా.

ఆ తర్వాత నాల్రోజులు నేనే శ్రీధర్ వాళ్ళింట్లో ఉన్నాను.

● ● ●

అమ్మని వంటరిగా పంపడం ఇష్టం లేక తోడుగా మా కజన్ గోవింద్ అమ్మ కూడవచ్చాడు.

రెండోరోజు అర్ధరాత్రి వరకు చదువుకుని, లైటుతీసి నిద్రపోదామనుకుంటుండగా వినిపించాయి నాకా గుసగుసలు.

లేచి అటువైపు నడిచాను. పెరట్లో సరోజాతో గోవింద్ వంటిమీద బట్టల్లేకుండా. గిరుక్కున వెను దిరిగి లోపలికెచ్చేసాను.

ఇప్పుడనిపిస్తుంది.

"తప్పు సరోజదా ఆమె వంటరితనందా! అంత వంటరితనం భరించలేకపోతే ఎవర్నయినా పెళ్ళి చేస్కోవచ్చు కదా! భర్తపోయిన సంవత్సరం తిరక్కుండానే పెళ్ళి చేసుకుందని అంటారనా!"

ఒక్కసారిగా కోపం ముంచుకొచ్చింది నాకు. మా అన్నయ్యమీద కాదు. సరోజమీద. చంపేద్దామన్నంత కోపం. కాని ఈ కోపం ఎంత వరకు ఉంటుందంటే ఆమె నా కళ్ళముందు ఉన్నంతవరకే ఈ విషయం సరోజ నెల తిరక్కుండానే ఇల్లు ఖాళీ చేసిన తర్వాత తెలిసింది.

ఇప్పుడు నా మనసు హాయిగా, ఆమె ఖాళీచేసిన మా ఇంటిలాగా ప్రశాంతంగా ఉంది. □□